విద్యార్థులకు.. తప్పని వెతలు

- 6 మండలాల్లో 11 రోజులుగా సమ్మె చేస్తున్న వంట కార్మికులు
- అందని పెంచిన వేతనాలు.. పెండింగ్ బిల్లులు
- పెరిగిన ధరలకు తగ్గట్టుగా మెనూ చార్జీలు పెంచాలని ఆందోళన

సాక్షి, మేడ్చల్ జిల్లా: ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజన వంట కార్మికుల సమ్మెతో విద్యార్థులు అర్ధాకలితో ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. పెంచిన వేతనాలు చెల్లించడంతో పాటు మెస్, కోడిగుడ్లు, బిల్లులను సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేస్తూ ... మేడ్చల్ జిల్లా పరిధిలోని ఆరు మండలాలల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వంట కార్మికులు 11 రోజులుగా ఆందోళనకు దిగటంతో వంట బంద్ కావటంతో విద్యార్థులు ఆకలి సమస్యను ఎదుర్కొంటున్నారు. జిల్లాలో ప్రధానంగా మేడ్చల్,మల్కాజిగిరి,ఘట్కేసర్,శామీర్‌పేట, అల్వాల్ మండలాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వంట వండేవారే లేకుండా పోయారు. మధ్యాహ్న



భోజనం వంట చేస్తున్న దాదాపు 120 మంది కార్మికులు సమ్మె బాట పట్టటంతో పాఠశాలల్లో పొయ్యిలు వెలగకపోగా, పలువురు విద్యార్థులు ఇంటి నుంచి తెచ్చుకున్న భోజనాన్ని తింటున్నారు. మిగిలిన విద్యార్థులు మధ్యాహ్న సమయంలో ఇంటి బాట పడుతున్నారు.

బడుల్లో ప్రత్నామ్నాయ చర్యలు

సమ్మె నోటీసును ముందస్తుగానే మధ్యాహ్న భోజన కార్మికులు జిల్లా విద్యాశాఖకు అందజేయగా, సంబంధిత అధికారులు ప్రత్నామ్నాయ చర్యలు చేపట్టాలని ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశారు. అయితే మధ్యాహ్న భోజనం వంట చేసేందుకు ప్రత్యామ్నాయ దారి లేకపోవడంతో విద్యార్థులను ఇళ్ల నుంచే భోజనం తెచ్చుకోవాలని, బడికి సమీపంలోని వారు ఇళ్లకు వెళ్లి తిని రావాలని ప్రధానోపాధ్యాయులు ముందస్తుగానే విద్యార్థులకు సూచనలు జారీ చేశారు. కొన్ని పాఠశాలల్లో మాత్రం ప్రధానోపాధ్యాయులు హెల్పర్లు, ప్రైవేటు వ్యక్తుల సాయంతో మధ్యాహ్న భోజనం వంట చేయించి విద్యార్థులకు అందిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా మెజారిటీ పాఠశాలల్లో వంట చేసే వారు లేని కారణంగా విద్యార్థులు ఇంటి భోజనంపైనే ఆధారపడ్డారు. ఫలితంగా గ్రామీణ ప్రాంత పాఠశాలల్లో మధ్యాహ్న సమయంలో విద్యార్థుల హాజరు కొంత తగ్గింది. ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుతూ సర్కారు బడుల్లో చదువుతున్న విద్యార్థులు మాత్రం వసతి గృహాల్లోనే మధ్యాహ్న భోజనం వంట చేయించి పెడుతున్నారు. భోజనాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని డీఈవో సూచించిన నేపథ్యంలో అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మండల విద్యాధికారులు పేర్కొంటున్నారు.

క్లుప్తంగా...

నేడు బోడుప్పల్‌లో మంత్రి పర్యటన

బోడుప్పల్: కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి సోమవారం బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు కమిషనర్ జి. వేణుగోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు. రూ 13.67 కోట్ల వ్యయంతో 85 అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారన్నారు.

ఉద్యమకారులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలి

రామంతాపూర్ : డివిజన్ పరిధిలో ఇందిరానగర్‌లో సీనియర్ బీఆర్‌ఎస్ నేత, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు గరికె సుధాకర్ ఆధ్వర్యంలో ఆదివారం ఉద్యమకారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీలో ఉద్యమకారులకు ప్రాధాన్యత నిచ్చి పార్టీ పదవుల్లో నామినేటెడ్ పదవుల్లో నియమించాలని లేదంటే ఉద్యమం చేపడతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నేతలు భాగ్యరేఖ డాన్ శ్రీను, మినీష్‌రెడ్డి, జేసబీ రాజు, శ్రీధర్, అశోక్, ప్రభాకర్, యూసుఫ్, రాజేశ్వరి, లత, మమత, హరిత తదితరులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ కమిటీ ఎన్నిక



రామంతాపూర్: శ్రీనివాసపురంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బైరోజు రామస్వామి, ప్రధాన కార్యదర్శిగా యాలాల వెంకటేష్ చారి, కోశాధికారిగా వేములవాడ నరసింహచారిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కోర్ కమిటీ సభ్యులు చింతోజు శ్రీనివాస్‌చారి, శశిధర్ శిల్పి, భీమాచారి, ప్రభాకర్‌చారి, భిక్షపతి చారి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం



మల్కాజిగిరి: మర్రి రాజశేఖర్‌రెడ్డి ఫౌండేషన్, అరుంధతి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం నేరేడ్‌మెట్‌లోని అంబేద్కర్ భవన్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం మర్రి రాజశేఖర్‌రెడ్డి అరుంధతి ఆస్పత్రి ద్వారా వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడమే కాకుండా ఉచితంగా వైద్యం అందిస్తున్నారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.వైద్య శిబిరానికి వచ్చిన వారికి వైద్య పరీక్షలతో పాటు అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు.

వైభవంగా శ్రీవారి కళ్యాణం



మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్‌లోని లక్ష్మీ వెంకటేశ్వర దేవస్థానంలో శ్రీవారి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. ప్రధాన అర్చకులు ముడుంబై వేంకటరమణాచార్యులు,అర్చకులు తులసి రమణాచార్యులు కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు.ప్రతి నెలా రెండవ ఆదివారం లోక కళ్యాణం కోసం స్వామి వారి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నామని ఈవో రవీందర్‌రెడ్డి తెలిపారు.

మీరే పోటీలో ఉన్నట్లుగా భావించి గెలిపించండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మైనంపల్లి

మల్కాజిగిరి: ఈ సారి జరిగే ఎన్నికల్లో మీరే పోటీలో ఉన్నట్లుగా భావించి గెలిపించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కోరారు. మల్కాజిగిరి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జిడి సంపత్‌గౌడ్ ఆధ్వర్యంలో డివిజన్ నాయకులు పరిచయ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమన్నారు. రెండు నెలలు ఓపిక పట్టాలని మీ సమస్య నా సమస్యగా భావించి పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేష్‌యాదవ్, జిడి సత్యనారాయణగౌడ్, సిరిగిరి నర్సింగరావు పాల్గొన్నారు.

కంటికి రెప్పలా కాపాడుకుంటా

కాప్రా: ఉప్పల్ నియోజకవర్గాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు బీఆర్‌ఎస్ ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఏఎస్‌రావునగర్ డివిజన్‌లోని అనుపురం కమ్యూనిటీ హాల్‌లో డివిజన్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎల్ఆర్ మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, సంక్షేమ పథకాలతో ఎంతో మంది లబ్దిపొందారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైనా రాని



సమావేశంలో పాల్గొన్న బండారి లక్ష్మారెడ్డి

వారుంటే ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని..తాను అండగా ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు.

మంత్రిని కలిసిన నందికంటి శ్రీధర్



అల్వాల్: మంత్రి హరీష్‌రావును అల్వాల్‌కు చెందిన ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ ఆదివారం మణికొండలోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంబీసీ చైర్మన్‌గా నియమితులైన నందికంటి శ్రీధర్‌ను మంత్రి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు డోలి రమేష్, వి. శ్రీనివాస్‌గౌడ్, గుత్తి రాంచందర్, వంశీ ముదిరాజ్, ఆలీ, రెబ్బ వాసు తదితరులు ఉన్నారు.

బీసీలకు రాజ్యాధికారం దక్కినపుడే న్యాయం జరుగుతుంది



మాట్లాడుతున్న మండలి రాధాకృష్ణ యాదవ్

గౌతంనగర్: బీసీలకు రాజ్యాధికారం దక్కినా నాడే న్యాయం జరుగుతుందని మల్కాజిగిరికి చెందిన బీసీ నేత మండలి రాధాకృష్ణ యాదవ్ అన్నారు. జనాభాలో 60 శాతం ఉన్న బీసీ కులాలకు ఏ రాజకీయ పార్టీ అవకాశాలు కల్పించడం లేదని పేర్కొన్నారు. ఆదివారం మల్కాజిగిరిలోని లక్ష్మీసాయి గార్డెన్స్‌లో బీసీ కన్వీనర్ ఐలన్న అధ్యక్షతన బీసీ ఐక్య వేదిక సదస్సు జరిగింది. దాదాపు 700 మంది బీసీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మండలి రాధాకృష్ణ యాదవ్ మాట్లాడుతూ దామాషా ప్రకారం బీసీలకు 60 సీట్లు అన్ని రాజకీయ పార్టీలు కేటాయించాలని, కానీ కేవలం 22 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ప్రాతినిధ్యం వహించడం ఎక్కడి న్యాయమన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు అవకాశం కల్పించాలని కోరారు. మల్కాజిగిరిలో బీసీలంతా ఏకతాటిపైకి వస్తున్నారని తెలిపారు. మల్కాజిగిరి సీటును బీసీలకు కేటాయించాలని బీసీ ఐక్యవేదిక ద్వారా డిమాండ్ చేశారు.

ఉప్పల్ ఇన్‌స్పెక్టర్‌గా శ్రవణ్‌కుమార్



ఉప్పల్: ఉప్పల్ ఇన్‌స్పెక్టర్‌గా బి.శ్రవణ్‌కుమార్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ రెండు సంవత్సరాలపాటు ఇన్‌స్పెక్టర్‌గా పని చేసిన గోవింద రెడ్డి ఎల్‌బీనగర్ సీసీఎస్‌కు బదిలీపై వెళ్లారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే ముందు డిపార్టుమెంట్‌లో సాధారణంగా జరిగే బదిలీలేనని ఉన్నతాధికారులు అభిప్రాయపడుతున్నారు.

ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలి



అల్వాల్: మల్కాజిగిరి బీఆర్‌ఎస్‌లో ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ఉద్యమకారుడు, బీఆర్‌ఎస్ పార్టీ నేత సాయికుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం యాప్రాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సాయికుమార్ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భవం నుండి జెండాలు మోసినా తమకు గుర్తించడం లేదన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అణిచివేతకు గురవుతునే ఉన్నామని, ఉద్యమంలో పార్టీ జెండా మోసిన వారికి గుర్తించకుండా ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికే పదవులు కట్టబెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.

పశువులకు నీటి సంపులు నిర్మించాలి

రామంతాపూర్: చిన్న చెరువు వద్ద పశువులకు నీటి సంపులు నిర్మించాలని రామంతాపూర్ యాదవ సంఘం ప్రతినిధులు ఆదివారం ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. చిన్న చెరువు ప్రాంగణంలో కొత్తగా సంపులు నిర్మించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. యాదవ సంఘం అధ్యక్షుడు బొడ్డు బాలయ్య యాదవ్ ఉన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికాంలోకి వస్తుంది



గౌతంనగర్: రానున్న ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. ఆదివారం గౌతంనగర్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి మైనంపల్లి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలలో అవినీతి జరుగుతుందన్నారు. కమీషన్‌లు తీసుకుంటు కాలం గడుపుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ బీ-బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, జీవన్‌రెడ్డి, వైయినాల ప్రవీన్, యాదగిరి, కన్నెమళ్ల నాగరాజు, ఫరీద్ పాల్గొన్నారు.

చిలుకానగర్ శివాలయం కమిటీ అధ్యక్షుడిగా కృష్ణ



ఉప్పల్: చిలుకానగర్ శివాలయం కమిటి అధ్యక్షునిగా దాసరి కృష్ణను ఎన్నుకున్నారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో ఎన్నికల అధికారి బోడ విద్యాసాగర్ సమక్షంలో కృష్ణను ఏక గ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. రెండు సంవత్సరాల కాలంలో ఆలయం అభివృద్దే లక్ష్యంగా పని చేయనున్నట్లు కృష్ణ తెలిపారు.

ఉచిత హోమియో వైద్యశిబిరం



మేడిపల్లి : నేషనల్ ఆయుష్ మిషన్ లో భాగంగా ప్రభుత్వ హోమియో కళాశాల వైద్యబృందం ఆధ్వర్యంలో ఆదివారం పర్వతాపూర్ గ్రామపంచాయితీ కార్యాలయం వార్డ్ ఆఫీస్ లో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ కార్పొరేటర్ బొడిగె స్వాతి క్రిష్ణ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.

ఉప్పల్‌లో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తాం



ఉప్పల్: ఉప్పల్ డివిజన్ హనుమసాయినగర్‌లో స్థానిక కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి ఆదివారం కార్యకర్తలు నాయకులతో కలిసి గడప గడపకు కాంగ్రెస్ పథకాలను ప్రచారం నిర్వహించారు. ఉప్పల్‌లో నియోజకవర్గంలో తిరిగి కాంగ్రెస్ జెండాను ఎగుర వేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్, బుసం రఘునాథ్ రెడ్డి, తుమ్మల దేవిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పండ్ల బాలయ్య, గండు బాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకే బీజేపీ నేతల గొడవలు

మల్లాపూర్: నాచారం డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక ఎన్నికల వేళ కావాలని బీజేపీ నేతలు గొడవలకు దిగుతున్నారని జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమీటి సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ అన్నారు. ఆదివారం నాచారం రాఘవేంద్రనగర్ పోచమ్మ దేవాలయం వద్ద కార్పొరేటర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. అన్నపూర్ణ కాలనీలో రూ.47 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు మంజూరైయింది. టెండర్ దక్కించుకున్న బీజేపీ కాంట్రాక్టర్ పనులు చేయకుండా బీఆర్‌ఎస్ పార్టీని, ప్రజా ప్రతి నిధులను బద్నాం చేస్తున్నాడు. నాచారం డివిజన్ అభివృద్ధికి పార్టీల



అతీతంగా సహకరించాలని, ఎన్నికల సమయంలో రాజకీయాలు చేసు కోవాలని సూచించారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నేతలు మేకల ముత్యంరెడ్డి, కొరపాక అంజి, విఠల్ యాదవ్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ శ్రేణులు



గౌతంనగర్: ప్రజా సంక్షేమం బీఆర్‌ఎస్ పార్టీతోనే సాధ్యమని కార్పొరేటర్ మేకల సునీతా రాముయాదవ్ అన్నారు. ఆదివారం గౌతంనగర్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ డివిజన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ తన బృందంతో కలిసి కార్పొరేటర్ సమక్షంలో బీఆర్ బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ షేక్ బృందాన్ని కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికలలో పార్టీ గెలుపునకు కృషి చేయాలని సూచించారు. నాయకులు మేకల రాముయాద్, పివి. సత్యనారాయణ, బైరు అనిల్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



ఉప్పల్ : ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆదివారం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. శ్రీవారి పాదాలు భరతనాట్యం డాన్స్ అకాడమి గురువు డాక్టర్ రమాదేవి శిష్యబృందం భరత నాట్య ప్రదర్శనలో పుష్పాంజలి, మైసూర్ జతి, సుబ్రమణ్య కౌతం, బ్రహ్మ కడిగిన పాదం, రామ కీర్తనం, గణేషా పంచరత్న, కావడి చిందు, మల్లరి జతిస్వరం, కళింగ నర్తన తిల్లాన తదితర అంశాను అనేక, శ్రీనిధి, ధన్విక, మిహిర, చార్మిక, తానిషా, ర సజ్ఞ,వర్షిణి వారు ప్రదర్శించి మెప్పించారు.

స్థలాల క్రమబద్ధీకరణకు కృషి చేసిన మర్రి రాజశేఖర్‌రెడ్డి



కలెక్టర్ అమయ్‌కుమార్‌కు జీవో కాపీని అందజేస్తున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి

అల్వాల్: గత కొన్ని సంవత్సరాలుగా మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని నేరేడ్‌మెట్ 136 డివిజన్, వినాయక్‌నగర్ డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు బీఆర్‌ఎస్ మల్కాజిగిరి అసెంబ్లీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి శాశ్వత పరిష్కారం చూపారు. నేరేడ్‌మెట్, వినాయక్‌నగర్ డివిజన్‌ల పరిధిలోని సుమారు 22 కాలనీలకు చెందిన 80 వేల కుటుంబాలు తమ భూమి రిజిస్ట్రేషన్ కోసం ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని తెలుకొని భూమి క్రమబద్ధీకరణ కొరకు గతంలో డబ్బు చెల్లించాల్సి వచ్చేది. ఇది ఆయా కుటుంబాలకు అదనంగా ఆర్థిక భారం అవుతున్న దరిమిలా మర్రి రాజశేఖర్‌రెడ్డి దృష్టకి కాలనీ వాసులు తీసుకువచ్చారు. స్పందించి మర్రి రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి జీవో నంబర్ 118 ద్వారా తమ స్థలానిన్న క్రమబద్ధీకరించేలా కృషి చేశారు. జీవో కాపీని ఆదివారం మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ అమయ్‌కుమార్‌కు అందజేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

మల్కాజిగిరి: ట్రాన్స్‌పోర్ట్ విభాగం పరిధిలోకి వచ్చే డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని బీపీటీఎంఎం సంఘ్ జాతీయ ఉపాధ్యక్షుడు మల్లేషం అన్నారు. ఆదివారం మల్కాజిగిరి బృందావన్ గార్డెన్స్‌లో బీఎంఎస్‌కు అనుబంధంగా ఉన్న భారతీయ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ మజ్దూర్ సంఘ్ తెలంగాణ రాష్ట్ర ద్వితీయ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా మల్లేషం మాట్లాడుతూ ట్రాన్స్‌పోర్ట్ రంగంలో ఉన్న డ్రైవర్ల జీవితానికి భద్రత లేకుండా పోయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో, చమురు సంస్థలకు ఆయిల్ రూపంలో, ప్రైవేట్ ఏజెన్సీలకు వాయిదాల రూపంలో కష్టపడి పనిచేసిన సంపాదన దారపోస్తున్నా డ్రైవర్ల భద్రత కరువైందన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి రవిశంకర్



సమావేశంలో మాట్లాడుతున్న మల్లేషం

మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకంలో డ్రైవర్లకు చోటు కల్పించడానికి కృషి చేస్తామన్నారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు లిఖిత్‌కుమార్, రాంరెడ్డి,లోవారెడ్డి, రవీంద్రరాజు,రాజేంద్రసోనీ,గీతాసోనీ,యాదయ్య, శంకర్,పెంటయ్యగౌడ్,పరశురాం,శివ కిషన్‌తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో దూసుకుపోతున్న రాష్ట్రం

మౌలాలి: రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతోందని బీఆర్‌ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మౌలాలి డివిజన్‌లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతోందని, మళ్లీ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ అధికారంలోకి రావాలంటే మనమంతా ఒక్కటై బీఆర్‌ఎస్‌ను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంతోష్ నాయుడు, ఆదినారాయణ, సంతోష్,



ఏఎంసీ బోయిన్‌పల్లి డైరెక్టర్ షేక్ నయీం తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

బోడుప్పల్: పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి అన్నారు. బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో బీసీ కులాలకు లక్ష రూపాయల సాయం పథకం కింద మంజూరైన చెక్కులను 9మందికి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న మేయర్ బుచ్చిరెడ్డి

మేయర్ బుచ్చిరెడ్డి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందజేస్తుందన్నారు. మంత్రి చామకూర మల్లారెడ్డి చొరవ తీసుకుని అర్హతను బట్టి ప్రభుత్వ పథకాలను అందేటట్లు చూస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు బీఆర్‌ఎస్ ప్రభుత్వంను మూడో సారి గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన ఆశాభావంను వెల్లడించారు. ఈకార్యక్రమంలో 28 డివిజన్ కార్పొరేటర్ చీరాల నర్సింహ్మ, లబ్ధిదారులు పాల్గొన్నారు.



రాయల్ మెడోస్ కాలనీలో పర్యటించిన మేయర్

బోడుప్పల్: 14వ డివిజన్ పరిధిలోని ఆర్‌ఎన్‌ఎస్ రాయల్ మెడోస్ కాలనీలో ఆదివారం బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవ్‌రెడ్డి పర్యటించి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి చామకూర మల్లారెడ్డి ఆదేశాల మేరకు కాలనీలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నామని, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఇక్కడ గుర్తించిన సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా అడుగులు వేస్తామన్నారు. అధ్వానంగా ఉన్న రోడ్లను వెంటనే వేస్తామన్నారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ చీరాల నర్సింహ్మ, ఆర్‌ఎన్‌ఎస్ రాయల్‌మెడోస్ కాలనీ చైర్మన్ ప్రమోద్‌కుమార్, కాలనీ అధ్యక్షులు శ్రవణ్ ప్రకాశ్, ఉపాధ్యక్షులు నర్సింగ్‌రావు, కాలనీ వాసులు ప్రసాద్, శ్రీధర్, రఘు, వేణు, రాములు, శేషగిరి, రాంచందర్, కార్తీక్, నాగేశ్వర్, శ్యాంరావు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సమస్యలు అడిగి తెలుసుకుంటున్న మేయర్ బుచ్చిరెడ్డి

బీఆర్‌ఎస్‌లోకి పలువురి చేరిక



ఉప్పల్: చిలుకానగర్ ప్రాంతానికి చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు ఆదివారం ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి లక్ష్మారెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మేకల కుమార్, హనుమాన్ సింగ్ పాల్గొన్నారు.

రజకులకు అండగా ఉంటా

రామంతాపూర్: పరిధిలోని రజక సంఘం భవనంలో ఆదివారం జరిగిన సమావేశానికి ఉప్పల్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న రజకులందరికీ అండగా ఉంటానని, ప్రతి దోబీ ఘాట్ వద్ద అన్ని సౌకర్యాలతో కూడిన ఆధునిక యంత్రాలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. రజక సంఘం అధ్యక్షుడు బొడ్డు లింగమయ్య, ప్రధాన కార్యదర్శి దానయ్యతో పాటు ఉప్పల్ నియోజకవర్గం టీఆర్‌ఎస్ సీనియర్ నేత గంధం నాగేశ్వర్‌రావు, పాలకూరి శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.